ఖనిలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

ఫర్టిలైజర్‌సిటీ, మే 10: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో గోదావరిఖని పట్టణ ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు శుక్రవారం గోదావరిఖని ఏసీపీ ఎం రమేశ్ ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. రాజేశ్ టాకీస్ నుంచి రమేశ్‌నగర్ వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహంచారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడారు. ప్రజలందరూ బాధ్యతగా తమ ఓటుహక్కు వినియోగించుకోవాలన్నారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీసులకు సహకరించాలన్నారు. ఇక్కడ వన్‌టౌన్ సీఐ ఇంద్రసేవారెడ్డి, సీఆర్పీఎఫ్ కమాడెంట్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

పోస్టల్ బ్యాలెట్ పోలింగ్

జ్యోతినగర్, మే 10: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో రామగుండం నియోజకవర్గానికి సంబంధించి ఈ నెల 5 నుంచి ఎన్టీపీసీ టీటీఎస్‌లోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో కొనసాగుతున్న పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ శుక్రవారంతో ముగిసింది. 1,128 మంది తమ ఓటుహక్కు వినియోగించుకున్నట్లు స్థానిక ఎన్నికల అధికార వర్గాలు పేర్కొన్నాయి.

ప్రభుత్వ దవాఖానలో నర్స్‌డే

ఫర్టిలైజర్‌సిటీ మే 10: ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతి సందర్భంగా ప్రపంచ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం గోదావరిఖని ప్రభుత్వ ఏరియా దవాఖానలో నర్స్‌డే నిర్వహించుకున్నారు. నైటింగేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్‌కట్ చేశారు. ఇక్కడ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హిమబిందు సింగ్, డాక్టర్ దయళ్‌సింగ్, డాక్టర్ తిరుమలేశ్, నర్సులు విజయ, వసంత, సౌందర్య, సుమలత, రమాదేవి, కవిత, సతీశ్, రవి, కిరణ్ ఉన్నారు.

144 సెక్షన్ అమలు

ఫర్టిలైజర్‌సిటీ, మే 10: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో రామగుండం పోలీసు కమిషనరేట్ పరిధిలో 144 సెక్షన్ అమలు పరుస్తున్నట్లు సీపీ ఎం శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ నెల 13న పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు పెద్దపల్లి పార్లమెంట్ పరిధి లోని ధర్మపురి నియోకవర్గం(పాక్షిక స్థాయి)లో రామగుండం, పెద్దపల్లి నియోజకవర్గాల్లో శనివారం సాయంత్రం 6 నుంచి ఈ నెల 13సాయంత్రం 6గంటల వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. కమిషనరేట్ పరిధిలోని మంథని, చెన్నూరు. బెల్లంపల్లి, మంచిర్యాల నియోజకవర్గాల్లో ఈనెల 11న సాయంత్రం 4గంటల నుంచి 13న సాయంత్రం 4గంటల వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

RECRUITMENT

★Pen, Pencil Company, Educated, Unemployed Girls/Boys, Male/Female, House Wife Earn 24500-64500 Packing Work at Home 9034548725, 9728230253
NT-3277

CHANGE OF NAME

★I, PALLIKONDA SOUNDARYA, R/o. 1-106/9, KUMMARIPELLI, RAIKAL, JAGITYAL, TS. Changed My Name As ALUGOTTU PAVANI W/o. ALUGOTTU RAJASHEKAR
NT-327821

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 91827 77571
91827 77194

ముత్తారం : బీఆర్ఎస్ గుర్తు చూపిస్తున్న నాయకులు

జూలపల్లి : మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్

సుల్తానాబాద్ రూరల్ : మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే దాసరి

ప్రజల అవసరాలను గుర్తించింది కేసీఆరే

- పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

మంథని : మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

మంథని, మే 10: బీఆర్ఎస్ పాలనలో రాష్ట్ర ప్రజల అవసరాలను గుర్తించింది కేసీఆరేనని పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. పట్టణంలోని గాంధీచౌక్‌లో జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లోఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ మాట్లాడారు. ఈ సందర్భంగా కొప్పుల మాట్లాడారు. బీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యమిచ్చారని తెలిపారు. ప్రతి పల్లెను ప్రగతిబాటలో నడిపించాలనే గొప్పగా ఆలోచన చేసి కార్యాచరణ చేసిన చరిత్ర ఆయనకే దక్కిందన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన అబద్ధపు హామీలతో ప్రజలు మోసపోయి ఇప్పుడు గోసపడుతున్నారని తెలిపారు. ప్రజలు ఇప్పటికైనా కాంగ్రెస్ కుట్రలను గుర్తించి ఆ పార్టీకి బుద్ధి చెప్పాలన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని అభ్యర్థిం చారు.

ప్రశ్నించే గొంతుకకు అవకాశం ఇవ్వాలె

ప్రజల పక్షాన పోరాటం చేస్తూ అధికార పార్టీని ప్రశ్నించే గొంతుకకు అవకాశం ఇవ్వాలని జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ కోరారు. అబద్దాలు చెప్పడం, ప్రజలను మోసం చేయడం కాంగ్రెస్ నాయకులకు అలవాటుగా మారిందని విమర్శించారు. మంథనిలో డబుల్ ఎస్ఆర్ టాక్స్ అమలు చేస్తున్నారని ఆరోపించారు. మంథని మున్సిపల్ పరిధిలో ఎలాంటి అవినీతి అక్రమాలు లేకుండా సుపరిపాలన అందిస్తున్న తన భార్య పుట్ట శైలజను మున్సిపల్ చైర్ పర్సన్ పదవి నుంచి అవిశ్వాసం పేరుతో దించేశారన్నారు. అధికార పార్టీ ప్రస్తుతం మంథనిలో గప్‌చుప్ విక్రేతల నుంచి కూడా వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. వివిధ వృత్తుల వారిని బెదిరింపులకు గురి చేస్తూ పార్టీలో చేర్చుకోవడం సిగ్గు చేటని విమర్శించారు. పెద్దపల్లి ఎంపీగా అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ను గెలిపిస్తే ప్రజల పక్షాన పోరాటం చేస్తాడని, ప్రజాసంక్షేమం కోసం పని చేస్తూనే ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఏగోళపు శంకర్ గౌడ్, ఎక్కేటి అనంతరెడ్డి, ఆరెపల్లి కుమార్, గర్రెపల్లి సత్యనారాయణ, మాదాడి శ్రీనివాస్ రెడ్డి, రాజు గౌడ్, కాయితి సమ్మయ్య పాల్గొన్నారు.

రామగిరి, మే 10: జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ బేగంపేటలో ఉపాధి హామీ కూలీలను కలిసి కారు గుర్తుకు ఓటు వేసి కొప్పుల ఈశ్వర్‌ను ఎంపీగా గెలిపించాలని అభ్యర్థించారు. అసెంబ్లీ ఎన్నికల సమంలో తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి మహిళకు నెలకు రూ.2500లు ఇస్తామని చెప్పి, ఓట్లు వేయించుకున్నారన్నారు. కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి మళ్లీ మోసపోవద్దన్నారు.

కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలి

గోదావరిఖని,మే 10: అమలుకు సాధ్యం కాని హామీలిచ్చి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ పిలుపునిచ్చారు. అన్నారు. శుక్రవారం రమేశ్‌నగర్‌లో పారిశుధ్య కార్మికులను కలిసి ఓటు అభ్యర్థించారు. కేసీఆర్ హయాంలో రాష్ట్రం ఎంతో సుభిక్షంగా ఉండేదన్నారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్‌కు మద్దతుగా నిలవాలని కోరారు. ఆయన వెంట బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ ఉన్నారు.

మీ కష్టం తెలిసిన వ్యక్తిగా అండగా ఉంటా

యైటింక్లయిన్‌కాలనీ, మే 10 : సింగరేణి కార్మికునిగా...మీ బిడ్డనైన తనను ఆశీర్వదించి కారు గుర్తు ఓటేసీ ఎంపీగా గెలిపించాలని బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కార్మికులను కోరారు. ఆర్జీ-2 ఏరియాలోని ఓసీపీ-3లో ఎన్నికల ప్రచారం నిర్వహించగా కార్మికులు ఘన స్వాగతం పలికారు. ముందుగా కృషి భవన్‌లోని మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రాజెక్టులోని బేస్ వర్క్‌షాప్, ఎస్అండ్‌డీ, షావల్, డోజర్ సెక్షన్‌లలో కార్మికులను కలిసి కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. మీ కష్ట సుఖాలు తెలిసిన వ్యక్తినని, అందరికీ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి, డివిజన్ ఉపాధ్యక్షుడు ఐలి శ్రీనివాస్, నాయకులు మాదాసు రామ్మూర్తి, నూనె కొమురయ్య, జిమ్మి బాబు, ము స్కుల అనిల్ రెడ్డి, హమీద్, కార్పొరేటర్ మందల కిషన్ రెడ్డి, పార్టీ అధ్యక్షుడు మేడి సదానందం, కొంద్ర స్టాలిన్ గౌడ్, గూడెల్లి రాంచందర్, విజయలక్ష్మి, పులి రాకేశ్, కుమార్‌నాయక్ పాల్గొన్నారు.

కొప్పులను భారీ మెజార్టీతో గెలిపించాలి

పెద్దపల్లి, మే10: పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతారెడ్డి ఓటర్లను కోరారు. పట్టణంలోని 22వ వార్డులో ఈశ్వర్‌కు మద్దతుగా ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.26, 35వ వార్డుల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో శ్రీధర్, సాగర్, దీపక్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను నమ్మి మరోసారి మోసపోవద్దు

సుల్తానాబాద్ రూరల్, మే 10: కాంగ్రెస్ ప్రభుత్వ హామీలను నమ్మి ప్రజలు మరోసారి మోసపోవద్దని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. ఐదు నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని ఎద్దేవా చేశారు. బొంతకుంటపల్లి, గర్రెపల్లి, భూపతిపూర్‌లో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ తరపున ఎన్నికల ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని ఉపాధిహామీ కూలీలు, ప్రజలను అభ్యర్థించారు. ఆయా గ్రామాలోని ఉపాధిహామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పొన్నమనేని బాలాజీరావు, గర్రెపల్లి విండో చైర్మన్ జూపల్లి సందీప్‌రావు, ఎంపీటీసీ ఎర్రం విజయ-రమణరెడ్డి, నాయకులు వీరగోని రమేశ్‌గౌడ్, ఆసరి రాజయ్య, తిరుపతి, రాజమల్లయ్య, భూమేశ్‌కుమార్, మనోజ్‌గౌడ్, కనకం శంకర్, జేటి సంపత్, శ్రీనివాస్, రమ-తిరుపతి రావు, మధు, కుందెళ్ల శ్రీనివాస్, ఆంజనేయులు, రాజకొమురయ్య, రమేశ్, శేఖర్, ఓదెలు, రజనీకాంత్, సరిత, రజని, నరేశ్, సంపత్, మురళి, అంజి, అనిల్, స్వామి, లింగమూర్తి, రాజు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం

పెద్దపల్లి రూరల్, మే 10: మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎప్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను కారుగుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బండారి స్రవంతీశ్రీనివాస్‌గౌడ్, వైస్‌ఎంపీపీ ముత్యాల రాజయ్య, మండల అధ్యక్షుడు మర్కు లక్ష్మణ్, చీకటి పోచాలు, పందిల్ల లక్ష్మణ్, అంతగిరి కొమురయ్య, కొంకటి తిరుపతి, రాపెల్లి శ్రీనివాస్, శంకర్, సదయ్య, మల్లారెడ్డి, లక్ష్మణ్, రమేశ్, స్వామి, నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను తరిమికొట్టాలి

జూలపల్లి, మే 10 : మాయమాటలతో గద్దెనెక్కి పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ధిపొందడానికి ప్రయత్నిస్తున్న కాంగ్రెస్‌ను తరిమేయాలని జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని పాత బస్టాండ్ ప్రాంతంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వారు మాట్లాడారు. ఇచ్చిన హామీలు నెరవేర్చలేని ప్రభుత్వాన్ని నిలదీయాలన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఇక్కడ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్, ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి, ఎంపీటీసీ తమ్మడవేని మల్లేశం, ఏఎంసీ మాజీ చైర్మన్ కంది చొక్కారెడ్డి, ఆర్‌బీఎస్ మాజీ మండల అధ్యక్షుడు విశారపు వెంకటేశం, ఈశ్వర్ కూతురు నందిని, పొట్టా ల మల్లేశం, లాల్‌మహ్మద్, మేర శ్రీనివాస్, అం కూస్, గంగిపెల్లి శ్రీనివాస్, పాలవేని సతీశ్ పాల్గొన్నారు. జిల్లా గ్రంథాలయాల సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్ కీచులాటపల్లి, కాచాపూర్‌లో ఎన్నికల ప్రచారం చేశారు. కొనుగోలు కేంద్రాలు, ఈజీఎస్ పని ప్రదేశాల్లో కారు గుర్తుకు ఓటు వేసి కొప్పుల ఈశ్వర్‌ను ఎంపీగా గెలిపించాలని రైతులు, కూలీలను అభ్యర్థించారు. పెద్దాపూర్‌లో ఈశ్వర్‌కు మద్దతుగా ప్రచారం చేశారు. కుమ్మరికుంట ఎంపీటీసీ సభ్యులు మొగురం రమేశ్, తమ్మడవేని మల్లేశం, నాయకులు కూసుకుంట్ల రాంగోపాల్‌రెడ్డి, నారగోని శంకరయ్య, కొండపెల్లి కృష్ణమూర్తి, తొగరు శ్రీనివాస్, పూరెల్ల గంగయ్య, తోటపల్లి సతీశ్, కల్లెపెల్లి స్వామి, గడ్డమీద శ్రీనివాస్, కంకణాల వెంకటేశ్, ఆశాడపు రవీందర్, కల్లెపెల్లి అంజయ్య పాల్గొన్నారు.

పెద్దపల్లి : ఓటు వేయాలని కోరుతున్న మమతారెడ్డి

ధర్మారంలో..

ధర్మారం,మే10: పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని కోరుతూ కొత్తూరు,బొమ్మారెడ్డిపల్లి,దొంగతుర్తిలో ఆ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాచూరి శ్రీధర్, ఎంపీటీసీలు గాగిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, దాడి సదయ్య,పార్టీ సీనియర్ నేత పూస్కూరు జితేందర్‌రావు,ఏఎంసి మాజీ చైర్మన్ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, మాజీ వైస్ చైర్మన్ కోమటిరెడ్డి మల్లారెడ్డి, నాయకులు ఎగ్గెల స్వామి, ఆవుల శ్రీనివాస్,ఆవుల వేణు, సంకరి నర్సింగం,బాలసాని లింగయ్య, బానోతు శ్రీనివాస్ నాయక్,నాయకులు సాగల కొమురేశం,బండి సురేష్,సాయిని కొమురయ్య,సంకరి చిన్న ఓదెలు, ముదాం శ్రావణ్, వేల్పుల కుమార్, మేరుగు మహేశ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

కోల్‌సిటీ, మే 10: మాదిగలను అనాదిగా అణగదొక్కుతున్న కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని మాదిగ జేఏసీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వాసంపల్లి ఆనంద్ బాబు కోరారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో చెప్పులు కుడుతూ కూలీ డబ్బులు తీసుకోకుండా ఓట్లు అభ్యర్థించారు. ఆయన వెంట సీనియర్ నాయకుడు పీటీ స్వామి ఉన్నారు.

ముత్తారంలో..

ముత్తారం, మే 10: బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, వైస్ ఎంపీపీ సుధాటి రవీందర్ రావు ఆధ్వర్యంలో ముత్తారం, ఓడేడ్ లో ఎన్నికల ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. ఇక్కడ ముత్తారం, ఓడేడ్ గ్రామ శాఖ అధ్యక్షులు అలువోజు రవీందర్ చారి, నెరెడ్ల రమేశ్, చల్ల రాజేందర్, తుండ్ల చందు, గుడి శ్రీనివాస్, అలువోజు మహేందర్, అనుముచంద్రు, రాగుల రవీందర్, రాగుల రాజేశం, కలవేన బాలమల్లు, తూటి లచ్చయ్య, అమ్ము కుమార్ , సమ్మయ్య, చింతల శ్రీనివాస్, తాత తిరుపతి, ఆల్గం రాజయ్య, పూదరి మహేందర్, రాజిరెడ్డి, సదానందం, దాసరి రవి పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గంగానగర్‌లో ప్రచారం

కోల్‌సిటీ, మే 10: బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా నగరపాలక సంస్థ కో ఆప్షన్ సభ్యురాలు తస్లీమాభాను ఆధ్వర్యంలో గంగానగర్‌లో బీఆర్ఎస్ మైనార్టీ సెల్ కార్యకర్తలు గడపగడపకు ప్రచారం చేపట్టారు. కేసీఆర్ హయాంలో చేసిన అభివృద్ధి, సంక్షేమం పథకాలను వివరించి కారు గుర్తుకు ఓటువేయాలని అభ్యర్థించారు.

కోల్‌సిటీ : ప్రచారం చేస్తున్న మైనార్టీ సెల్ మహిళా విభాగం నాయకులు

పెద్దపల్లి రూరల్ : కరపత్రాలు పంచతున్న నాయకులు

కోల్‌సిటీ : కరపత్రాలు పంచతున్న ఆనంద్‌బాబు

'కాకా' కుటుంబం చేసిందేమీ లేదు

కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

ధర్మారం,మే10:పెద్దపల్లి పార్లమెంట్ ప్రాంతానికి వివేక్ వెంకటస్వామి (కాకా)కుటుంబం చేసిన అభివృద్ధి ఏమి లేదని, వాళ్లదే కుటుంబ పాలన అని పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ విమర్శించారు. శుక్రవారం ధర్మారంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఈశ్వర్ మాట్లాడారు. నాడు ఎంపీగా వెంకటస్వామి, ఆ తర్వాత తనయులు వినోద్ మంత్రిగా, వివేక్ ఎంపీగా పదవులు అనుభవించారన్నారు. ప్రస్తుతం వివేక్, వినోద్ ఎమ్మెల్యేలుగా పదవుల్లో ఉన్నారని చెప్పారు. వివేక్ తన కుమారుడు వంశీకృష్ణను ఎంపీగా పోటీ చేయించడం సిగ్గుచేటని విమర్శించారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన ఐదుగురు ఎమ్మెల్యేలు వంశీకృష్ణకు టికెట్ వద్దని వ్యతిరేకించారన్నారు. వివేక్ పార్టీ అధిష్టానాన్ని మేనేజ్ చేసి కొడుకుకు ఎంపీ టికెట్ ఇప్పించుకున్నాడని తెలిపారు. వంశీకృష్ణకు టికెట్ వద్దని చెప్పిన ఆ పార్టీ ఎమ్మెల్యేలే ఇప్పుడు వంశీకృష్ణ విజయం సాధించాలని కోరుకోవడంలో ఆంతర్యం ఏమిటో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. వెంకటస్వామి కుటుంబం ఈ ఈ ప్రాంత ప్రజల ఓట్ల ద్వారా ప్రజా ప్రతినిధులు ఎన్నికై, ఇక్కడ ఒక్క పరిశ్రమ కూడా ఎందుకు నెలకొల్ప లేక పోయారని ప్రశ్నించారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా ఈ ప్రాంతానికి ఎంతో సేవ చేశానని చెప్పారు. ధర్మారం ఎస్ఐ తమ పార్టీ సోషల్ మీడియా వారియర్ మాధవరావుపై అక్రమ కేసు పెట్టి జైలుకు పంపించారని ఆరోపించారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాచూరి శ్రీధర్ అధ్యక్షత వహించగా జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్, చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, జడ్పీటీసీ పూస్కూరు పద్మజ, ప్యాక్స్ చైర్మన్‌లు ముత్యాల బలరాంరెడ్డి, నోముల వెంకట్ రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్‌లు కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి,గుర్రం మోహన్ రెడ్డి, నాయకులు పూస్కూరు జితేందర్‌రావు,పూస్కూరు రామారావు, పాకాల రాజయ్య, పెంచాల రాజేశం, ఆవుల లత తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు

- ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

వీసీలో పాల్గొన్న కలెక్టర్, అధికారులు

పెద్దపల్లి, మే10: లోక్ సభ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ఆదేశించారు. లోక్‌సభ సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై శుక్రవారం హైదరాబాద్ నుంచి జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమావేశంలో పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ జే అరుణశ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి పలు సూచనలు చేశారు. వీసీ అనంతరం కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ జిల్లా అధికారులతో సమావేశమయ్యారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో 497 పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్, 131 పోలింగ్ కేంద్రాల బయట సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామని తెలిపారు. సమావేశంలో సహాయ రిటర్నింగ్ అధికారులు వీ హనుమా నాయక్, బి.గంగయ్య , జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ ప్రవీణ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించాలి

భారత ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం పోలింగ్ ముగింపు సమయానికి 48 గంటల ముందు నుంచి పోలింగ్ ముగిసే సమయం వరకు సైలెన్స్ పీరియడ్‌గా పాటించాలని పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సైలెన్స్ పీరియడ్‌లో ఫలితాలను ప్రభావితం చేసే వార్తలను మీడియాలో ప్రసారం చేయడానికి వీలు లేదని, ఫలితాల వివరాలను వెల్లడించడం, పత్రికల్లో ప్రచురించడం, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రసారం చేయడం, ఇతర మాధ్యమాల ద్వారా ప్రజల్లోకి తీసుకొని వెళ్లడం నిషేధమని స్పష్టం చేశారు. 48 గంటల పాటు సైలెన్స్ పీరియడ్‌లో స్థానికులు మాత్రమే ఉండాలని, స్థానికేతరులు లాడ్జిలను ఖాళీ చేసి సొంత ప్రాంతాలకు వెళ్లిపోవాలని సూచించారు. రాజకీయ ప్రచారానికి సంబంధించిన బల్క్ మెసేజీలు పంపడం నిషేధం చామని తెలిపారు. 48 గంటల సైలెన్స్ పీరియడ్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అనుమతి లేకుండా ప్రకటనలు ప్రచురించవద్దు

భారత ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ) అనుమతి లేకుండా పోలింగ్ రోజున, అలాగే పోలింగ్‌కు ఒక రోజు ముందు (ఈ నెల 12, 13వ తేదీలలో) ప్రింట్ మీడియాలో ఎలాంటి ఎన్నికల ప్రచార ప్రకటనలను ప్రచురించకూడదని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ రాజకీయ పక్షాలు, అభ్యర్థులు, ఇతరులు ఎవరైనా సరే ముందస్తుగా ఎంసీఎంసీ ద్వారా అనుమతి కోసం దరఖాస్తు చేసుకుని ధ్రువీకరణ పొందాలని సూచించారు.

పరశురాముని జయంతి

కోల్‌సిటీ, మే 10: గోదావరిఖనిలోని పరశురాంనగర్‌లో శుక్రవారం పరశురాముని జయంతి ఉత్సవాలు అంబరాన్నంటాయి. ఉదయం నుంచి ఆలయంలో పూజలు చేశారు. డివిజన్ పరిధిలో ప్రతి ఇంటి నుంచి మహిళలు బోనాలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. పరశురాముని విగ్రహం వద్ద బోనాలు సమర్పించారు.ఎమ్మెల్యే మక్కాన్ సింగ్, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సతీమణి స్నేహలత, పాలకుర్తి జడ్పీటీసీ కందుల సంధ్యారాణితోపాటు పలువురు కార్పొరేటర్లు హాజరై పరశురాముని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు. రాత్రి ఒగ్గు కథా ప్రదర్శన ఆకట్టుకుంది. బస్తీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నిర్వాహకులు జంగస్వామి, రమణబాబు, మామిడి కుమార్, వెంకటేశ్వర్లు, బండి రాము, బోనగిరి శ్రీకాంత్, రాజనర్సు, శివకుమార్, రాచర్ల శ్రీనివాస్ మిత్ర మండలి సభ్యులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ రోడ్‌షోకు వచ్చి

వృద్ధుడి మృత్యువాత

- తిరిగి వెళ్తుండగా ఆటో బోల్తా
- పెద్దపల్లి జిల్లా ధర్మారంలో ఘటన

ధర్మారం, మే10 : ధర్మారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన రోడ్‌షోకు వచ్చిన వ్యక్తి తిరిగి తన స్వగ్రామం వెళ్తుండగా ఆటో బోల్తాపడి మృత్యువాత పడ్డాడు. ధర్మారం మండల కేంద్రంలో జరిగిన ఈ ఘటనకు సంబంధించి ఎస్ఐ టీ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. ధర్మారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో గురువారం సాయంత్రం నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల ప్రచార రోడ్‌షోకు ఓ ఆటోలో మండల పరిధిలోని గోపాల్‌రావుపేట గ్రామానికి చెందిన జంగిలి బక్కయ్య(62), బింగి మల్లమ్మ, అందె తులమ్మతో పాటు మరి కొంత మంది కలిసి వచ్చారు. రోడ్‌షో ముగిసిన తర్వాత వారంతా కలిసి తిరిగి ఆటోలో గ్రామానికి వెళ్తుండగా రాత్రి 8 గంటల సమయంలో మండల కేంద్రంలోని ఓ స్కూల్ దగ్గర ఆటో డ్రైవర్ పోతు లచ్చయ్య అతివేగంగా అజాగ్రత్తగా నడుపగా అది అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో అందులో ప్రయాణిస్తున్న బక్కయ్య తీవ్రంగా గాయపడగా, మల్లమ్మ, తులమ్మకు స్వల్ప గాయాలయ్యాయి. వారిని వెంటనే స్థానికులు కరీంనగర్‌లోని ప్రభుత్వ దవాఖానకు చికిత్స కోసం తరలించారు. వారిలో ఒకరైన బక్కయ్య పరిస్థితి విషమించి రాత్రి 11:35 గంటలకు దవాఖానలో మరణించాడు. మృతుని భార్య జంగిలి నర్సక్క ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆటో డ్రైవర్ లచ్చయ్యపై కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చెప్పారు.

సేవాదృక్పథంతో పని చేయాలి

- కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్
- వైద్య కళాశాలలో ఫ్రెషర్స్‌డే

మాట్లాడుతున్న కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

ఫర్టిలైజర్‌సిటీ, మే 10: వైద్య వృత్తిలో ఎదిగి సేవా దృక్పథంతో పనిచేయాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. శుక్రవారం రాత్రి పట్టణంలోని సింగరేణి ప్రభుత్వ వైద్య కళాశాలలో నిర్వహించిన ఫెషర్స్‌డే, ఆవిర్భావ 24 పేరుతో నిర్వహించిన వేడుకలకు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతిప్రజ్వలన చేసి మాట్లాడారు. కొత్తగా వచ్చిన జూనియర్లకు సీనియర్ విద్యార్థులు సరైన గైడెన్స్ అందించాలన్నారు. కళాశాల నియమ నిబంధనలు, హాస్టల్ మొదలగు అంశాలలో పూర్తి స్థాయి సహకారం అందించాలన్నారు. వైద్య విద్య అనంతరం గ్రామీణ ప్రాంతాల్లో కొంత సమయం వైద్యులుగా ప్రాక్టీస్ చేయాలని, వైద్యుడి ప్రథమ లక్ష్యం వ్యక్తిని కాపాడడం, సకాలంలో వైద్యసేవలు అంచడన్నారు. ఈ సందర్భంగా వేదికపై వైద్య విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వైద్యులు డ్యాన్స్‌లతో ఆకట్టుకున్నారు. ఇక్కడ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హిమబిందు, వైఎస్ ప్రిన్సిపాల్ నరేందర్, సూపరింటెండెంట్ దయాల్‌సింగ్, రామగుండం పోలీసు కమిషనర్ ఎం శ్రీనివాస్, వైద్యులు అరుణ, వేణుమాధవ్, హరీశ్‌రెడ్డి, శ్రీనివాస్, ఫరీద్, శిరీష, వైద్య విద్యార్థులు ఉన్నారు.

ఉద్యమకారులకు కేసులు కొత్తకాదు

ఫర్టిలైజర్‌సిటీ, మే 10: కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఉద్యమాలను అణిచివేసే విధంగా కేసులు పెట్టి నిర్బంధించి భయాందోళనకు గురిచేయడం తెలంగాణ ఉద్యమకారులకు కొత్తమేకాదని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఉద్యమిస్తే తమపై అక్రమంగా కేసులు పెట్టారన్నారు. ఈ కేసులో శుక్రవారం గోదావరిఖని కోర్టుకు మాజీ ఎమ్మెల్యేతో పాటు పలువురు బీఆర్ఎస్ శ్రేణులు కోర్టుకు హాజయ్యారు. కేసులకు భయపడేది లేదని, కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు నెరవేర్చే దాకా ఉద్యమిస్తామన్నారు.

కోర్టు ప్రాంగణంలో మాజీ ఎమ్మెల్యే చందర్, బీఆర్ఎస్ శ్రేణులు